నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శుక్రవారం 03
మే 2024
పేజీలు 8

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు

# ప్రజా సేవే పరమావది - కిరణ్ కుమార్ రెడ్డి

◆ ప్రజా సేవ లో మేటి ◆అభివృద్దే ధ్యేయంగా

**నెల్లూరు ప్రతినిధి, మూరంరెడ్డి సుబ్బారెడ్డి (మేజర్ న్యూస్ ) డబ్బులు సంపాదనే ధ్యేయం గా కొందరు రాజకీయాలల్లోకి వస్తుంటే, మరి కొందరు తమ సంపాదించిన సొమ్ము లో కొంత ప్రజా సేవ కు కేటాయించాలనే ఉద్దేశ్యం తో రాజకీయాలలోకి వస్తున్నారు. కోవూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నారపరెడ్డి. కిరణ్ కుమార్ రెడ్డి ప్రజా సేవే పరమావదిగా రాజకీయాలలోకి వచ్చిన వ్యక్తి గా పేరు తెచ్చుకొన్నారు.**


















శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా మనుబోలు మండలం లోని అక్కంపేట గ్రామానికి చెందిన నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి గతం లో గ్రామ సర్పంచ్ గా పని చేశారు. ప్రస్తుతం కిరణ్ కుమార్ రెడ్డి మాతృమూర్తి జాంభవతి ప్రస్తుతం సర్పంచ్ గా పనిచేస్తున్నారు.

**ప్రజా సేవ లో మేటి......**

ప్రజా సేవ లో కిరణ్ కుమార్ రెడ్డి మేటి గా నిలుస్తున్నారు. తమ గ్రామం లో ని ప్రభుత్వ పాఠశాల ను ప్రభుత్వం మూత వేయాలని నిర్ణయిస్తే నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి హైకోర్టు కు వెళ్లి స్టే తీసుకొని వచ్చారు. తన తండ్రి నారపరెడ్డి సీతారామిరెడ్డి ట్రస్ట్ ద్వారా స్వంత నిధులతో ప్రభుత్వ పాఠశాల ను అభివృద్ధి చేశారు. ప్రభుత్వ పాఠశాల కు విద్యార్థులరాకపోకలు కష్టం గా ఉండడం తో రాష్ట్రం లో నే మొట్ట మొదటి సారిగా ఉచిత బస్సు ను ఏర్పాటు చేసి శభాష్ అనిపించుకొన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ క్యాన్సర్ హాస్పిటల్ కు 5లక్షల రూపాయలు విరాళం గా అందించి సహకరించారు. జిల్లా లో త్రాగు నీటి సమస్య ను గుర్తించి పలుచోట్ల రాజన్న జలధార పేరు తో ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి పేద వారి దాహం తీర్చారు. కరోనా మహమ్మారి విజ్రంభించిన సమయం లో సైతం తన వంతుగా సాయం అందించారు. వరదల్లో ఇబ్బందులు ప్రాంతాలలో పర్యటించి వారికి నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం తో పాటు వరదలు సమయం లో భోజన సదుపాయాలు కూడా చేసి పేద ప్రజలను ఆదుకున్నారు. నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి వద్దకు సహాయం కోసం వెళ్ళితే తగిన సహాయం చేస్తారనే మంచి పేరు ఉంది. తాను చేసిన సహాయం బయటకు చెప్పుకోవడం కిరణ్ కుమార్ రెడ్డి కి నచ్చదని అక్కడి ప్రజలు చెబుతున్నారు.

**అభివృద్దే ధ్యేయం గా......**

కిరణ్ కుమార్ రెడ్డి కి కోవూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ టికెట్ తనకు ఇచ్చిన ఆంధ్రప్రదేశ్ పి. సి. సి. అధ్యక్షురాలు వై. ఎస్. షర్మిల రెడ్డి కి కిరణ్ కుమార్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కోవూరు నియోజకవర్గం అభివృద్దే ధ్యేయం గా పని చేస్తానని కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ఎన్ని సార్లు గెలిచినా కోవూరు నియోజకవర్గానికి ఏమి చేసారని ప్రశ్నించారు. తన ప్రచారం చేస్తుంటే రోడ్లు పరిస్థితి చూస్తే బాధ వేస్తుందన్నారు. ఇప్పటికీ గ్రామాలలో త్రాగు నీరు లేక పోతే ఎం. ఎల్. ఏ. గా ప్రసన్న కుమార్ రెడ్డి ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. కోవూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కి ఏ అర్హత చూసి టికెట్ ఇచ్చారని ప్రశ్నించారు. డబ్బు ఉంటే పార్టీ లు టికెట్ లు ఇవ్వడం మంచిదికాదన్నారు. కోవూరు నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ తరపున ఎన్నో సంవత్సరాలు గా పని చేస్తున్న నేతను పక్కన పెట్టి ప్రశాంతి రెడ్డి కి డబ్బు ప్రతిపాదికన టికెట్ ఇవ్వడం దారుణమని తెలిపారు. నేను ఎం. ఏ. పొలిటకల్స్ సైన్స్ చేస్తున్నాను అన్నారు. సర్పంచ్ అయినప్పటి నుంచి ప్రజల సమస్యలు తెలుసుకొని వాటిని ప్రభుత్వ పరం గా చేయలేకపోతే తన స్వంత నిధులతో సమస్యలను పరిష్కరించానన్నారు. తనను గెలిపిస్తే కోవూరు నియోజకవర్గం లో అభివృద్ధి ని పరుగులు పెట్టించి, ప్రతి పేదవాడిని ఆదుకుంటానని హామీ ఇచ్చారు.

## తెలుగుదేశంకు ఓటు వేస్తే బిజెపికి వేసినట్టే

. మైనార్టీలు ఆలోచించి ఓటు వేయాలి

- వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల



**నెల్లూరు (మేజర్ న్యూస్)**తెలుగుదేశం పార్టీకి ఓటు వేస్తే అది బిజెపికి వేసినట్లేనని వైసీపీ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సూచించారు. తెలుగుదేశం, బిజెపి, జనసేన కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముస్లిం సోదరులకు ఇచ్చిన 4 శాతం రిజర్వేషన్ను రద్దు చేయడం ఖాయమని, అంశాన్ని స్వయంగా బిజెపి అగ్ర నాయకులే తెలియజేసిన విషయాన్ని ప్రతి ముస్లిం సోదరులు ఆలోచించాలని ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన గురువారం నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 29వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్లో డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ షేక్ సత్తార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇంటింటా ఎన్నికల రోడ్ షో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పొట్లూరు స్రవంతి జయవర్ధన్, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు ఆనం జయకుమార్ రెడ్డి, మలిరెడ్డి కోటారెడ్డి, రాష్ట్ర వైసీపీ సేవాదళ్ అధ్యక్షులు మాలెం సుధీర్ కుమార్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ కోటేశ్వరరెడ్డి, స్థానిక 29వ డివిజన్ వైఎస్ఆర్సిపి నాయకులు జిల్లా కార్యవర్గ సభ్యులు సిహెచ్ సూరిబాబు, జేసీఎస్ కన్వీనర్ కొండ సాయిరెడ్డి, ఐటీ వింగ్ నాయకులు షేక్ జాకీర్, పాల్గొన్నారు.

## చంద్రబాబు, పవన్ కళ్యాణ్ రోడ్ షో విజయవంతం

చేయండి - కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి




**నెల్లూరు రూరల్ (మేజర్ న్యూస్)**నెల్లూరు నగరంలోని కేవిఆర్ పెట్రోల్ బంక్ గురించి శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నిర్వహించే రోడ్ షో ను విజయవంతం చేయాలని టిడిపి నెల్లూరు రూరల్ నియోజకవర్గం అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. నెల్లూరు రూరల్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా సాయంత్రం 5:30 గంటలకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నెల్లూరు వస్తున్నారని తెలియజేశారు. స్థానిక కే.వి.ఆర్. పెట్రోల్ బంక్ నుండి ఫతేఖాన్ పేట, ఆర్.టి.సి. బస్టాండ్, మద్రాస్ బస్టాండ్ మీదుగా వి.ఆర్.సి. సెంటర్ వరకు నెల్లూరు రూరల్ లో రోడ్ షో జరుగుతుందని వి.ఆర్.సి. నుండి నెల్లూరు నగర అభ్యర్థి పొంగూరు నారాయణ ఆధ్వర్యంలో రోడ్ షో ఉంటుందన్నారు. నెల్లూరు రూరల్ కి సంబంధించిన టిడిపి నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రమంతటా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్ పర్యటనలు చేస్తుంటే ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారని ఆయన అన్నారు. వాళ్ళ సభలకు ప్రజలు జన సునామీలా తరలి వస్తున్నారని పేర్కొన్నారు.

## హెూమ్ ఓటింగ్ ప్రక్రియను పటిష్టంగా చేపట్టండి

- రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్, ఐ.ఏ.యస్.,



**నెల్లూరు (మేజర్ న్యూస్ )**సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మే నెల 3 వ తేదీ నుంచి చేపడుతున్న హెూమ్ ఓటింగ్ ప్రక్రియను పటిష్టంగా చేపట్టాలని 117 - నెల్లూరు సిటీ అసెంబ్లీ నియోజకవర్గ - ఎన్నికల రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్, ఐ.ఏ.యస్., సూచించారు. కార్పొరేషన్ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ విభాగంలో ఎన్నికల మైక్రో అబ్జర్వర్ లు, హెూమ్ ఓటింగ్ సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్.ఓ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో 153 మంది ఓటర్లు హెూమ్ ఓటింగ్ ప్రక్రియను సద్వినియోగం చేసుకోనున్నారని తెలిపారు. వారంతా వారి గృహల్లోనే ఉండి ఓటు హక్కును వినియోగించుకునేలా ప్రణాళికలు సిద్ధం చేసామని వివరించారు. ఓటింగ్ ప్రక్రియ నిర్వహణకు అవసరమైన రూట్ మ్యాప్ ను సిద్ధం చేసామని వివరించారు. 5 మంది ఎన్నికల అధికారులకు సెక్టార్ ల వారీగా బాధ్యతలు అందించి, ఓటర్లను వారి గృహాల్లో కలిసి ఓటు హక్కు వినియోగం గురించి ముందుగానే తెలియజేస్తున్నామని ఆర్.ఓ తెలిపారు. ఓటర్ల గృహాలను మార్క్ చేసిన నిర్దిష్టమైన రూట్ మ్యాప్ కు అనుగుణంగా విధులు నిర్వహిస్తూ, ప్రణాళికాబద్ధంగా ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు.

# నెల్లూరు నియోజకవర్గం

## జిల్లా అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

- 18 హామీల ప్రజా సంక్షేమ మేనిఫెస్టో ఆవిష్కరణ
- ఇండిపెండెంట్ నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి: కొప్పోలు రఘు



నెల్లూరు ప్రెస్ క్లబ్ మేజర్ న్యూస్ 2010వ సంవత్సరం నుంచి నిరంతరం ప్రజా సేవలో ఉంటూ 2021 నెల్లూరు జిల్లా కలెక్టర్ చైర్మన్ అధ్యక్షతన జిల్లాస్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యులుగా పనిచేసి ప్రజా దర్బార్ కార్యక్రమాలను అధికారుల ద్వారా ఏర్పాటు చేస్తూ అనేక ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ 2024 సాధారణ ఎన్నికల దృష్ట్యా నెల్లూరు పార్లమెంట్ ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొప్పోల రఘు తనను గెలిపిస్తే జిల్లా అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నెల్లూరు ప్రెస్ క్లబ్ నందు వివేకానంద సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 18 హామీల ప్రజా సంక్షేమ మేనిఫెస్టో ఆవిష్కరిస్తూ వాటి అమలుకు కృషి చేస్తానని పత్రికా, మీడియా ద్వారా ఎన్నికల అధికారి పర్మిషన్తో ఆవిష్కరించడం జరిగిందని అన్నారు. 29వ తేదీన జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి కలెక్టర్ 26న నామినేషన్ ఆమోదించి, 29వ తేదీ "గ్యాస్ సిలిండర్" గుర్తు కేటాయించడం జరిగిందన్నారు. మే 13న జరిగే ఎన్నికల ఎంపీ ఓటు ముద్రను నందు గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించవలసిందిగా కోరారు. పై కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతకు టీడీపీ కూటమి పెద్దపీట

-నెల్లూరు సిటీ నియోజకవర్గంలో కేతంరెడ్డి దేవి



నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్ )నెల్లూరు సిటీ నియోజకవర్గంలోని 48వ డివిజన్లోని పలు ప్రాంతాల్లో నేడు టీడీపీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి సతీమణి కేతంరెడ్డి దేవి టీడీపీ జనసేన బీజేపీ కూటమి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , పొంగూరు నారాయణ ల కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి దేవి మాట్లాడుతూ టీడీపీ జనసేన బీజేపీ కూటమి ప్రకటించిన మేనిఫెస్టో ప్రజామోదంగా ఉందన్నారు. సూపర్ సిక్స్ అంశాలతో పాటు అనేక అంశాలు మహిళలకు పెద్దపీట వేస్తూ మహిళా సాధికారత చేకూరే విధంగా ఉందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 18 ఏళ్ళ నుండి 59 ఏళ్ళ వయసు వరకు ఉన్న మహిళలకు నెలకు 1500 రూపాయల ఆర్థిక సాయం, ఏడాదికి 3 గ్యాస్ సిలండర్లు, పొదుపు సంఘాల మహిళలకు వడ్డీ లేని ఋణాలు, మహిళలకు స్వయం ఉపాధి కోసం 10 లక్షల వరకు సబ్సిడీ ఋణాలు ఇలా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని అన్నారు. ప్రజలందరూ నెల్లూరు ఎంపీగా వీపీఆర్ ని, నెల్లూరు సిటీ ఎమ్మెల్యేగా నారాయణ ని భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో స్థానిక టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీడీపీ వస్తే...20 లక్షల ఉద్యోగాలు

- మొదటి సంతకం మెగా డీఎస్సీ ఫైల్ పైనే
- ప్రతీ నెలా 1వతేదే ప్రభుత్వ ఉద్యోగులకి జీతాలు
- గ్రీన్ ట్యాక్స్, చెత్త పన్ను రెండూ రద్దు చేస్తాం
- నిరుపేదల కోసమే టీడీపీ మేనిఫెస్టో
- అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్
- చంద్రబాబు, లోకేష్, నారాయణలు విజనరీ లీడర్స్
- మే 13న ప్రజలందరూ సైకిల్ గుర్తుపై ఓటేయండి
- ఎమ్మెల్యేగా నారాయణను, ఎంపీగా వేమిరెడ్డినిద భారీ మెజారిటీతో గెలిపించండి
- 45 డివిజన్ ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ కుమార్తె సింధూర పొంగూరు
- సింధూరకి ఘన స్వాగతం పలికిన ప్రజలు



నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్ )తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే యువతీ యువకులకు 20 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పించడంతోపాటు...సీఎంగా చంద్రబాబునాయుడు మొదటి సంతకం మెగా డీఎస్సీపైనే చేస్తారని... యువతకు నారా లోకేష్ హామీ ఇచ్చారని... మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ కుమార్తె సింధూర పొంగూరు తెలిపారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా...ఆమె నెల్లూరు నగరం 45 డివిజన్ మినీ బైపాస్ భారత్ పెట్రోల్ బంక్ ఆపోజిట్ తదితర ప్రాంతాల్లో..ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ముందుగా సింధూరకి ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటికెళ్లి 2014 నుంచి 2019 వరకు నారాయణ చేసిన అభివృద్ధిని తెలియజేశారు. అదే విధంగా చంద్రబాబు విడుదల చేసిన టీడీపీ మేనిఫెస్టోను ప్రజలకి వివరించారు. మే 13న ప్రజలందరూ సైకిల్ గుర్తుపై ఓటేసి... నారాయణను ఎమ్మెల్యేగా, వేమిరెడ్డిని ఎంపీగా గెలిపించాలని కోరారు. అనంతరం డాక్టర్ సింధూర పొంగూరు మీడియాతో మాట్లాడారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నెల్లూరులో యువతీ యువకులు ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఫస్ట్ సంతకం మెగా డీఎస్సీ ఫైల్ పైనే పెడుతామని...అదే విధంగా యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. గత ఐదేళ్లుగా ఉద్యోగుస్తులందరికి జీతాలు సక్రమంగా ఇవ్వకపోగా...బెనిఫిట్స్ ను పెండింగ్ పెట్టి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగస్తులందరూ బాగుండాలన్న ఉద్దేశంతోనే టీడీపీ మేనిఫెస్టోలో...ప్రతీ నెలా 1వతేదే జీతాలు అందచేస్తామని చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారన్నారు. అదే విధంగా గ్రీన్స్ ట్యాక్స్, చెత్త పన్నులను అధికారంలోకి రాగానే రద్దు చేస్తామని చంద్రబాబు చెప్పారన్నారు. నిరుపేదలందరూ ఆర్థికంగా ఎదగాలన్న లక్ష్యంతోనే చంద్రబాబునాయుడు టీడీపీ మేనిఫెస్టోను రూపొందించారన్నారు. ప్రజలందరూ మే 13న సైకిల్ గుర్తుపై ఓటేసి... నాన్నని ఎమ్మెల్యేగా, వేమిరెడ్డిని ఎంపీగా భారీ మెజారిటీతో గెలిపించాలని సింధూర కోరారు.

## చంద్రబాబు, పవన్ కళ్యాణ్ పర్యటనను విజయవంతం చేయండి

- సాయంత్రం 6.15 నుంచి కేవీఆర్ పెట్రోల్ బంక్ నుంచి నర్తకి సెంటర్ వరకు భారీ రోడ్ షో
- ఎన్టీఆర్ విగ్రహం వద్ద బహిరంగ సభ
- ప్రతీ ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలి
- మాజీ మంత్రి, నెల్లూరుసిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ పిలుపు




నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్) తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ లు... రేపు నెల్లూరుకు విచ్చేస్తున్నారని...మాజీ మంత్రి, నెల్లూరుసిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన నెల్లూరు నగరం గోమతి నగర్‌లోని నారాయణ క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి... రేపు జరిగే పర్యటన వివరాలను వెల్లడించారు. 3వతేదీ నెల్లూరు నారాయణ మెడికల్ కాలేజీ మైదానంలో... హెలి క్యాప్టర్‌లో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు ల్యాండ్ అవుతున్నారన్నారు. సాయంత్రం 6.15 నిమిషాలకు కేవీఆర్ పెట్రోల్ బంక్ వద్ద నుంచి ర్యాలీ ప్రారంభమవుతుందన్నారు. అక్కడి నుంచి ఆర్టీసీ బస్టాండ్, వీఆర్సీ సెంటర్ అంబేద్కర్ బొమ్మ, గాంధీబొమ్మ మీదుగా...నర్తకి సెంటర్‌లోని ఎన్టీఆర్ విగ్రహం వద్దకు చేరుకుంటారన్నారు. ఎన్టీఆర్ విగ్రహం వద్ద వారు బహిరంగ సభలో ప్రజల్ని ఉద్దేశించి ప్రసంగిస్తారన్నారు. ఈ రోడ్ షోకి టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు విశేషంగా పాల్గొని జయప్రదం చేయాలని నారాయణ కోరారు.

# నెల్లూరు రూరల్ నియోజకవర్గం

## ఓటు హక్కు వినియోగం పై స్వీప్ కార్యక్రమాలు

- జిల్లా కలెక్టర్ ఎం హరి నారాయణన్



నెల్లూరు (మేజర్ న్యూస్)ఓటు హక్కు వినియోగం పై రాబోయే పది రోజులు స్వీప్ కార్యక్రమాలు ఎక్కువగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం హరి నారాయణన్ అధికారులకు సూచించారు. గురువారం జిల్లా కలెక్టర్ ఎన్నికల నిర్వహణపై రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పటిష్టంగా చేయాలన్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల కమిషనింగ్, పోలింగ్ అధికారులకు శిక్షణ, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లు, పోలింగ్ కేంద్రాల వద్ద షామియానాలు, కుర్చీలు, తాగునీటి వసతి ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఓటు హక్కు వినియోగంపై ఓటర్ హెల్ప్ లైన్ కేంద్రాలను అన్ని నియోజకవర్గాల కేంద్రాలు, మున్సిపాలిటీ కేంద్రాల్లో ఈనెల 4వ తేదీలోగా ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ను ఈనెల ఎనిమిదో తేదీలోగా ఏర్పాటు చేసుకొని ట్రైల్ రన్ చేయాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగించు కునేందుకు ఫెసిలిటేషన్ సెంటర్లు అందరికీ తెలిసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ లొకేషన్లలో వీల్ చైర్ ఏర్పాటు చేస్తున్నామని, అవి వినియోగం అయ్యే విధంగా బిఎల్వోలు చూడాలన్నారు.

## అభివృద్ధి జరిగింది వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం లోనే ఖలీల్ అహ్మద్.



నెల్లూరు పొలిటికల్ న్యూస్:అభివృద్ధి జరిగింది వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం లోనే ఖలీల్ అహ్మద్ తెలిపారు. 6వ డివిజన్ జీనిగల వీధి, పప్పులవీధి ఆంజనేయ స్వామి గుడి రోడ్డు, వై.వి.ఎం.స్కూల్ వీధి, అరుంధతీయపాళెం, అలాగే 8వ డివిజన్ ముకుందపురం, ఆర్.కె.నగర్, బుజ్జమ్మతోట, గాండ్లవీధి, తదితర ప్రాంతాలలో నగర నియోజకవర్గ అభ్యర్థి ఎండి.ఖలీల్‌అహ్మద్ వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసిన మేలును వివరిస్తూ, కరపత్రాలను పంచుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఖలీల్ అహ్మద్ మాట్లాడుతూ గడప గడపకు పర్యటిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నేపథ్యంలో జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలందరూ ఆశీర్వదిస్తున్నారన్నారు. వైఎస్ఆర్‌సిపిని బలపరచి మీ బిడ్డగా నన్ను, నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి అయిన వేణుంబాక విజయసాయిరెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మద్దినేని మస్తానమ్మ, మొగళ్ళపల్లి కామాక్షీదేవి, నుడా ఛైర్మన్ ముక్కాల ద్వారకనాథ్, వై.ఎస్.ఆర్.సి.పి. నాయకులు దొంతాల రఘు, తదితరులు పాల్గొన్నారు.

# కోవూరు నియోజకవర్గం

## ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించాలి



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:-** సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం కోవూరు నియోజకవర్గంలో జనసేన, బిజెపి బలపరిచిన ఉమ్మడి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, ఎంపీ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గెలిపించాలని అర్జిస్తూ మండలంలోని పెనుబల్లి గ్రామంలో ప్రశాంత్ రెడ్డి కుమార్తె నీలిమారెడ్డి కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. గ్రామంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు ఉప్పల మహేంద్ర, తాతా గోపి ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాల గురించి వివరిస్తూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే తొలి సంతకం మెగా డీఎస్సీ మీద ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా నీలిమారెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలు దాడులు ఎక్కువగా జరుగుతున్నాయని దళితులపై అక్రమ కేసులు పెడుతున్నారని అన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించి వారిని ఆర్థికంగా దెబ్బతీశారని ఆమె పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఆక్రములకు గురవుతున్న బడుగు బలహీన వర్గాలకు అండగా తెలుగుదేశం పార్టీ ఉందంటూ అందుకే వారి సంక్షేమం కోసం మేనిఫెస్టోలో ప్రత్యేకంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. అదేవిధంగా రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రజలు తెలుగుదేశం పార్టీకి పట్టం కడితే జగన్ ప్రభుత్వంలో నిలిపివేసిన సబ్ ప్లాన్ నిధులను సంక్షేమ పథకాలను పునరుద్దిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వినయ్ నారాయణ, తాతా సురేంద్ర, నరేష్, కిరణ్, శివారెడ్డి, గుమ్మ ్ధాకర్, గుమ్మా మధు, మహేందర్ రెడ్డి, హరికృష్ణ, పెంచలయ్య, ఖాజా మహదేవ్, సలీం, నాయుడు, రవీంద్ర, రాజేష్, రియాజ్, అల్లా బక్షు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతమ్మ గెలుపే లక్ష్యంగా యువత చేరికలు



**విడవలూరు (మేజర్ న్యూస్ )**విడవలూరు మండల వైసిపి వలసలతో ఖాళీ అవుతోంది. ప్రశాంతమ్మను ఎమ్మెల్యేగా చేసుకోవడమే లక్ష్యంగా తొలిసారి ఓటు హక్కు పొందిన యువ ఓటర్లు విడవలూరు మండలం ఎంపీటీసీ ఓగా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో చౌకిచర్ల గ్రామానికి చెందిన 25 మంది యువకులు కోవూరు ఎన్డిఏ కూటమి అభ్యర్ధిని శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. టిడిపిలో చేరిన చందు, నవీన్, నాగేంద్ర, వెంకట రమణయ్య, తదితరులకు శ్రీమతి ప్రశాంతి రెడ్డి వారికి పసుపు కండువాలు వేసి పార్టీ లోనికి అహ్వానించారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్టాన్ని పట్టి పీడిస్తున్న నిరుద్యోగ సమస్య పరిష్కారం కావాలంటే చంద్రబాబు నాయుడు గారిని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై వుందన్నారు. కోవూరు ఎమ్మెల్యేగా శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ సభ్యులుగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి విజయం కోసం కృషి చేస్తామన్నారు.

# నేను గెలిస్తే షాడో ఎమ్మెల్యేలు ఉండరు



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్ :-** నేను గెలిస్తే షాడో ఎమ్మెల్యేలు ఎవరు ఉండరని వ్యాపారస్తులు ఎవరు కమిషన్లు ఇవ్వాల్సిన అవసరం లేదని తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి ప్రశాంతి రెడ్డి అన్నారు . గురువారం నగర పంచాయతీ పరిధిలోని ఎస్ ఎస్ కళ్యాణ మండపంలో ఆర్యవైశ్యుల వ్యాపారస్తుల ఆత్మీయ సమావేశంలో పాల్గొని మాట్లాడారు కోవూరు నియోజకవర్గం నుంచి మీ ఆడపడుచు గా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో కోవూరు నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను అదేవిధంగా నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పోటీ చేస్తున్నారని ఆర్యవైశ్యులు, వ్యాపారస్తులు అందరూ కలిసి ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. తెలుగు దేశ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. అవినీతిమయమైన కోవూరు నియోజకవర్గాన్ని అవినీతి కోవూరు నియోజకవర్గంగా మీ అందరి సహకారంతో చేసి కోవూరు నియోజకవర్గ ప్రజలకు కానుకగా అందిస్తానన్నారు. కోవూరు నియోజకవర్గంలో ఏ వ్యాపారిస్తులైన నిర్భయంగా నీతి నిజాయితీగా వ్యాపారాలు చేసుకోవచ్చని ఆమె వ్యాపారస్తులకు తెలిపారు. ఎవరికి కమీషన్లు ఇవ్వాల్సిన పనిలేదని నియోజకవర్గంలో షాడో ఎమ్మెల్యేలు ఉండరని, షాడో నాయకులు ఉండరని నేరుగా వచ్చి మీ సమస్యలు చెప్పుకొని పరిష్కరించుకోవచ్చని తెలిపారు. న్యాయమైన సమస్యలు అప్పటికప్పుడే తీరుస్తానన్నారు. కొవ్వూరు నియోజకవర్గం ప్రజలు ఆలోచించి వైఎస్ఆర్సిపి తరిమికొట్టాల్సిన అవసరం ఉందన్నారు. వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి శాసనసభ్యులుగా వస్తే నియోజకవర్గ ప్రశాంతంగా ఉంటుందన్నారు. నన్ను మీరందరూ కలిసి గెలిపిస్తే మిమ్మల్ని నేను ముందు ఉండి మీ సమస్యలన్నీ తీరుస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేగా అయిన తర్వాత ఆర్యవైశ్యులకు సమస్యలు పరిష్కరిస్తానన్నారు. బుచ్చి చెన్నూరు రోడ్ లో నోటీసులు లేకుండా పగలగొట్టారు వారికి న్యాయం చేస్తానని తెలిపారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ద్వారా ఇఫ్కో సెజ్ నీ పారిశ్రామిక వాడగా చేసి ఇక్కడ పిల్లలను ఇఫ్కో లోనే ఉద్యోగస్తుల అయ్యేటట్లు చూస్తానన్నారు. ఐదు సంవత్సరాల్లో తప్పకుండా ఇద్దరం కలిసి కోవూరు నియోజకవర్గం పారిశ్రామిక వాడగా తీర్చిదిద్దుతామన్నారు. ఇప్పటికే జిల్లాలో యువకులు 35,000 మంది వివిధ రంగాలలో ఉద్యోగాలు పొంది ఉన్నారని ఆమె తెలిపారు. యువత భవిష్యత్తుకు కృషి చేస్తామని, గత 20 సంవత్సరాలుగా ప్రజలకు సేవ చేస్తున్నామని, ఇప్పుడు ప్రజలకు చేరువై మరింత సేవ చేసే భాగ్యాన్ని ప్రజలు ఇవ్వాలని కోరారు. సైకిల్ గుర్తుపై రెండు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో ప్రజల ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంవి శేషయ్య, దండి రాకేష్, దుగ్గిశెట్టి హరినాథ్, కడివేటి హరి రెడ్డి, ఆదినారాయణ గ్రంధి వెంకటేశ్వర్లు దితరులు పాల్గొన్నారు.

# మార్పు కావాలి.....కాంగ్రెస్ రావాలి....



**.బుచ్చిరెడ్డిపాలెం( మేజర్ న్యూస్)**రాష్ట్ర ప్రజలలో మార్పు కా వాలని అలాగే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని కాంగ్రెస్ పార్టీ నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి కొప్పాల రాజు అన్నారు. గురువారం జొన్నవాడ సెంటర్లో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ విగ్రహ ప్రతిష్టకు ఆవిష్కరించాము. ఈ జిల్లా కలెక్టర్ గా పని చేసినప్పుడు పేదలకు ఎన్నో సేవలు చేశానన్నారు. దేశంలో ఏ ప్రాంతానికి వెళ్ళిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం కనపడుతుందని అన్నారు. ఈ దేశంలో అన్ని వర్గాలకు చెందిన ప్రజలు సమ సమాజం వైపు నడవాలన్నారు. భారత రాజ్యాంగాన్ని రచించిన బి.ఆర్ అంబేద్కర్ ఆ రాజ్యాంగాన్ని చేతుల పట్టుకుని ఉన్నారని అన్నారు. మరోసారి బిజెపి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని ఏదైతే బి.ఆర్ అంబేద్కర్ చూపించారు. ఆ రాజ్యాంగాన్ని పూర్తిగా రద్దు చేసే అవకాశం ఉందన్నారు. దళితులు ఈ విషయం గుర్తుంచుకోవాలన్నారు. ఆంధ్రప్రదేశ్లో టిడిపికి ఓటు వేసిన బిజెపికి ఓట్లు వేసినట్లేనని కొప్పాల రాజు అన్నారు. వైసీపీకి ఓటు వేసిన బిజెపికి వేసినట్లేనన్నారు. దేశం లో మార్పు రావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వస్తే అభివృద్ధి చేసేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందన్నారు.గత పది సంవత్సరాలుగా రాష్ట్రం చాలా వెనుకబడి ఉందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. నెల్లూరు పార్లమెంటు అభ్యర్థిగా గెలిపిస్తే మరోసారి జిల్లాకు సేవ చేసే అవకాశం కలుగుతుందని ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన జిల్లా ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు పచ్చు మధు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కిషోర్, రహంతుల్లా, షేక్ నూర్జహాన్, ఖాదర్ మస్తాన్, చాన్ భాష, షాకీర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మెగా డీఎస్సీ మీద తొలి సంతకం



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్ :-** తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిరుద్యోగ యువతీ యువకులకు మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి పేర్కొన్నారు . గురువారం మండలంలోని దామరమడుగు పల్లెపాలెం , ఆర్ఆర్ నగర్ కాలనీలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దామరమడుగు అంటే ఒక చరిత్ర అన్నారు. ఎందుకంటే ఇక్కడి నుంచే గౌరవనీయులు పూజలు మన జక్కా వెంకయ్య జిల్లా రాజకీయాలనే కాకుండా రాష్ట్ర రాజకీయాల్లో గొప్ప పేరు తెచ్చుకున్నారని తెలిపారు. ఆయన చేసిన అభివృద్ధి ఇప్పటికి మరువలేమన్నారు. జక్కా వెంకయ్య ను ఆదర్శంగా తీసుకొని అదేవిధంగా కోవూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. అవినీతి రహితమైన నాయకులు కోవూరు నియోజకవర్గంలో కనిపిస్తున్నారని ఆమె తెలిపారు. కొవ్వూరు నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థిగా నన్ను, పార్లమెంట్ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే సంక్షేమం అభివృద్ధి అందిస్తామన్నారు. తెలుగుదేశం ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చుకొని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా చేసుకోవాలని కోరారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ పేరుతో ఎన్నో సంక్షేమ పథకాలు చెప్పినారని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్ లు అందజేస్తామని తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులకు నిరుద్యోగ భృతి కింద నెలకి 3000 ఇవ్వబోతున్నారని అలాగే 20 లక్షల ఉద్యోగాలు ఇవ్వబోతున్నారని తెలిపారు. ప్రతి ఇంటికి పైప్లైన్ల ద్వారా త్రాగునీరు చేస్తామన్నారు. ఎస్సీ ఎస్టీలకు బీసీలకు 50 సంవత్సరాలకే పెన్షన్, తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత బీసీ చట్టం అమలులోకి వస్తుందన్నారు. భూ హక్కు చట్టం రద్దు చేస్తామన్నారు. హాలో అంత నష్టం జరిగిన ఇక్కడ ఎవరు వచ్చి ఎవరిని ఆదుకోలేదు అని చెప్పి చెప్పారు ఇక ముందు గ్రామంలో వరదలు రాకుండా వాళ్లు కట్టిస్తానని తెలిపారు. గ్రామంలో డ్రైనేజ్ ఏర్పాటు చేసి డ్రైనేజీ వాటర్ పెన్నా నదిలోకి పోయేటట్లు చేస్తానన్నారు. దామరమడుగు నుండి పాటూరు, ఎల్లాయపాలెం వెళ్లే ప్రజలకు ప్రయాణ దూరం తగ్గించేందుకు కోవూరు కాలువపై బ్రిడ్జి నిర్మాణం కట్టిస్తానని హామీ ఇచ్చారు. కోవూరు కాలువకు పూడిక తీయించి కోవూరు చెరువులోకి నీరు వెళ్లేలా మరమ్మతులు చేస్తాను హామీ ఇచ్చార. గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామన్నారు. గత వైసిపి ప్రభుత్వం తొలగించిన పెన్షన్లను తిరిగి ఇప్పిస్తానని అర్హులైన నిరుపేద ప్రజలకు పెన్షన్లు అధికారంలోకి వచ్చిన తర్వాత తిరిగి వారందరికీ మంజూర అయ్యేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి పొలం రెడ్డి దినేష్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పుట్ట ధనలక్ష్మి, సూరా శ్రీనివాసరెడ్డి, బత్తల హరికృష్ణ, వల్లూరు రాఘవరెడ్డి, వింజం రమేష్, నెల్లూరు ప్రభాకర్ రెడ్డి, సుధాకర్ గౌడ్, వల్లూరి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# దర్గాను సందర్శించిన విజయసాయిరెడ్డి, విక్రమ్ రెడ్డి

**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** మండల కేంద్రమైన ఏ ఎస్ పేట లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ హజరత్ ఖాజా నాయబ్ రసూల్ దొరసానమ్మ గార్ల దర్గాను వైయస్సార్సీపి నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డి ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రం రెడ్డిలు కలసి దర్శించుకున్నారు ఈ సందర్భంగా వారికి ఏ ఎస్ పేట మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఘన స్వాగతం పలికారు ఈ మేరకు దర్గా లోపల ఉన్న ఖాజా నాయబ్ రసూల్ దొరసానమ్మల సమాధులపై గలేఫ్ వస్త్రాలు పూల దుప్పట్లు ఉంచి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు పూజారి జునైద్ పాషా సమాధులపై ఉన్న గలేఫ్ వస్త్రాలను. వేణుంబాక విజయసాయి రెడ్డికి మేకపాటి విక్రమ్ రెడ్డి లకు బహూకరించారు ప్రత్యేక సలాములు ప్రార్థనలు గావించారు ఈ కార్యక్రమంలో మండల వైయస్సార్సీపి కన్వీనర్ పందిళ్ళపల్లి సుబ్బారెడ్డి జెడ్పిటిసి సభ్యురాలు పందిళ్ళపల్లి రాజేశ్వరమ్మ ఎంపీపీ బోయిళ్ళ పద్మజా రెడ్డిమండల జెసిఎస్ కన్వీనర్ పులిమి వెంకట రమేష్ రెడ్డి మండల కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సందాని భాష పందిపాడు సర్పంచ్ అల్లంపాటి కొండారెడ్డి మండల



నాయకులు కోటిరెడ్డి సూర శ్రీనివాసులురెడ్డి కాటూరు జనార్దన్ రెడ్డి కల్లూరు ప్రభాకర్ రెడ్డి మైనారిటీ నాయకులు షేక్ షేరాజ్ అలీముజీర్ జకీర్ ఇలియాజ్ తదితరులు పాల్గొన్నారు

# ఆత్మకూరు నియోజకవర్గం

## సాగరంలో జోరుగా టిడిపి ప్రచారం



**అనంతసాగరం (మేజర్ న్యూస్)** మండల కేంద్రమైన అనంతసాగరంలో గురువారం టిడిపి పార్టీ అధ్యక్షురాలు మునగపాటి సునీత జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడపగడపకు వెళ్లి బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ, మరియు బిసి డిక్లరేషన్ కార్యక్రమం వివరాలను తెలుపుతూ ప్రచారం నిర్వహించారు. నెల్లూరు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి తొలి ప్రాధాన్యత ఓటు వేయాలని, ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డికి అఖండ మెజారిటీ ఇవ్వాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు మునగపాటి సుబ్బరాజు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షాలకు ప్రజలే బుద్ధి చెప్పాలి : ఎమ్మెల్యే మేకపాటి



## ఆనం వ్యక్తిగత విమర్శలు చేసి గౌరవం కోల్పోకండి

## విజయసాయిరెడ్డి మెనిఫెస్టోతో ప్రతి ప్రాంతం అభివృద్ధి

**చేజర్ల, మేజర్ న్యూస్:**దేశంలో ఏ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో ప్రజలకు అవసరమైన సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారని, ఎన్నికల సమయంలో ప్రలోభ హామిలతో ముందుకు వచ్చే ప్రతిపక్షాలు ప్రజలే బుద్ధి చెప్పాలని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు.గురువారం మండల కేంద్రమైన చేజర్లలో నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డితో కలసి ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో నిర్వహించారు. చేజర్లకు విచ్చేసిన ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గజపూలమాలతో ఘనంగా సత్కరించారు. యువ నాయకులు, వైఎస్సార్సీపీ నాయకులు మేళతాళాలు, కోలాట నృత్యాలు, డిజె నృత్యాలతో అడుగడుగునా ఘన స్వాగతం పలుకుతూ ప్రచార ర్యాలీని నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో జగనన్న మెనిఫెస్టో విడుదల చేసి ప్రజలకు మరోమారు నమ్మకమైన హామిలు అందచేశారన్నారు. రాష్ట్రంలో ఏ పార్లమెంట్ సభ్యుడు చేయని విధంగా నెల్లూరు ఎంపీగా పోటి చేస్తున్న విజయసాయిరెడ్డి మెనిఫెస్టోను విడుదల చేశారన్నారు. ఆ మెనిఫెస్టో ఆత్మకూరు నియోజకవర్గంలో హైలెవల్ కెనాల్ నిర్మాణం పూర్తితో పాటు చేజర్ల మండలంలోని లిఫ్ట్ ఇరిగేషన్ పనులన్నింటిని పూర్తి చేస్తామని తెలిపారన్నారు. అదే విధంగా ఆత్మకూరు నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో అవసరమైన అభివృద్ధి, సంక్షేమ పనులను చేసేందుకు మెనిఫెస్టోను సిద్దం చేసి విజయసాయిరెడ్డికి తెలపడం జరిగిందని, ఆయన కూడా పనులన్నింటిని పూర్తి చేస్తామని హామి ఇచ్చారన్నారు.ఎన్నికల సమయంలో ప్రచారాలు నిర్వహించేందుకు వస్తున్న ప్రతిపక్ష నాయకుడు ఆనం రామనారాయణరెడ్డి రాజకీయ విమర్శలు చేస్తే బాగుంటుందని, వ్యక్తిగత విమర్శలు చేసి ఉన్న గౌరవం పోగొట్టుకోవద్దని అన్నారు. ఎమ్మెల్యేనైన నన్ను, చేజర్ల జడ్పీటీసీ, యాదవ సామాజిక వర్గంలో బలమైన నాయకుడు పేర్ల పార్థసారథిని వ్యక్తిగత విమర్శలు చేయడం తగదన్నారు.మీరు ఎన్ని గంటలు అద్దం ముందు ఉంటారు, దేవాదయశాఖ భూములు ఎన్ని ఉన్నాయి నెల్లూరు పార్లమెంట్ సభ్యునిగా పోటి చేస్తున్న విజయసాయిరెడ్డి, ఆత్మకూరు ఎమ్మెల్యే పోటి చేస్తున్న తనను మే 13న జరిగే ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి అత్యధిక మెజారిటితో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తుమాటి విజయభాస్కర్ రెడ్డి, జెడ్పిటిసి సభ్యులు పేర్ల పార్థసారథి, జిల్లా ప్రధాన కార్యదర్శి బాలిరెడ్డి సుధాకర్ రెడ్డి, చేజర్ల మండలం వైఎస్ఆర్సిపి యువ నాయకులు తుమాటి వంశీకృష్ణారెడ్డి మరియు చేజర్ల మండలం లోని పలు గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## చాపురాళ్లపల్లిలో జోరుగా వైసిపి ప్రచారం



**అనంతసాగరం (మేజర్ న్యూస్)** అనంతసాగరం మండలం బొమ్మ వరం పంచాయతీ చాపరాల్ల పల్లిలో గురువారం సచివాలయాల కన్వీనర్ అక్కల రెడ్డి అంకిరెడ్డి ఆధ్వర్యంలో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించి వాటిని మరలా పొందాలంటే వైసిపి ప్రభుత్వం రావాలని తెలిపారు. మేకపాటి విక్రమ్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీదేవి, ఎంపీటీసీ అక్కల రెడ్డి కొండారెడ్డి, దనిరెడ్డి నారాయణరెడ్డి, సన్నపురెడ్డి నరసింహారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, వెంకటేశ్వర్లు రెడ్డి, రామానుజుల రెడ్డి, లింగం గుంట జయరాములు, అక్కల్ రెడ్డి శ్వేత, పాలెం మధుసూదన్ రెడ్డి, పెనుమాది వెంకటరమణయ్య, సుబ్బరాయుడు, చెంచు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏఎస్ పేటను పర్యాటకాభివృద్ధికి కృషి చేస్తాం

## 100 మంది యువకులు పార్టీలో చేరిక

## వేణుంబాక. మేకపాటి లకు ఘనస్వాగతం

**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** మండల కేంద్రమైన ఏఎస్ పేటలో ఎంతో పేరు ప్రఖ్యాతిగాంచిన దర్గా ఉందని ఏఎస్పేటను పర్యాటక అభివృద్ధి కోసం తాము కృషి చేస్తామని నెల్లూరు వైసీపీ పార్లమెంటు అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డి ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డిలు పేర్కొన్నారు గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా వేణుంబాక విజయసాయిరెడ్డి మేకపాటి విక్రమ్ రెడ్డిలు ఏఎస్ పేటకు వచ్చారు ఈ సందర్భంగా వైసీపీ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా వారు మాట్లడుతూ ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఏఎస్ పేట దర్గాను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్బంగా మండల కన్వీనర్ వందిళ్లపల్లి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఏఎస్ పేట దర్గా సెంటర్ కు చెందిన 100 మంది యువకులు వైఎస్సార్సీపీలో చేరడంతో వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. జగనన్న సంక్షేమానికి తోడు మా బాధ్యతను తప్పకుండా నెరవేరుస్తామని ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు రాబోయే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బొమ్మిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి జడ్పిటిసి సభ్యురాలు రాజేశ్వరమ్మ డాక్టర్ శ్రావణ్ కుమార్ జే సి ఎస్ మండల కన్వీనర్ పులిమి వెంకట



రమేష్ రెడ్డి మండల కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సందాని భాష పందిపాడు సర్పంచ్ అల్లంపాటి కొండారెడ్డి మండల నాయకులు కాటూరు జనార్దన్ రెడ్డి గూడ భాస్కర్ రెడ్డి అంబవరపు కోటిరెడ్డిసూర శ్రీనివాసులు రెడ్డి హజరతమ్మ వెంకటేశ్వర్లు రెడ్డి కల్లూరు ప్రభాకర్ రెడ్డి జకీర్ ఇలియాజ్ షేక్ షేరాజ్ అలీ షేక్ సంధాని షేక్ రియాజ్ అహ్మద్ వివిధ గ్రామాలకు చెందిన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఎద్దల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం



**అనంతసాగరం (మేజర్ న్యూస్)** అనంతసాగరం మండలం పడమటి కంభంపాడు గ్రామంలోని ఎస్సీ కాలనీలో గురువారం వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు ఎద్దల శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నెల్లూరు జిల్లా పార్లమెంట్ అభ్యర్థి విజయసాయిరెడ్డికి తొలి ప్రాధాన్యత ఓటు వేయాలని, మేకపాటి విక్రం రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో నాగలగుంట పెంచల్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# టిడిపి నేతలు ఇంటింట ప్రచారం...

**సంగం (మేజర్ న్యూస్ )**మండల కేంద్రమైన సంఘంలో తెలుగుదేశం పార్టీ నేతలు ఇంటింటి కార్యక్రమాన్ని గురువారం విస్తృతంగా నిర్వహించారు. సినిమా హాల్ సెంటర్లో ఆ పార్టీ మండల అధ్యక్షులు గుండ్లపల్లి శ్రీనివాస్ యాదవ్, బాణాల శ్రీనివాసరెడ్డి లు చెక్ పోస్ట్ సెంటర్,రాళ్ల చిలక సెంటర్లో టిడిపి జిల్లా నేత కె కరుణాకర్ రెడ్డి గంగిచెట్టి సత్యనారాయణ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఇంటింటా ప్రచారాన్ని



నిర్వహించి ఆత్మకు నియోజకవర్గ అభ్యర్థి రామనారాయణరెడ్డిని నెల్లూరు టిడిపి పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ల సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో కాకు మధుసూదన్ మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఉదయగిరి నియోజకవర్గం

## టిడిపి రాష్ట్ర పార్టీ కార్యదర్శులు -ఎల్ సి రమణారెడ్డి



**వింజమూరు మేజర్ న్యూస్** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా ఉదయగిరి నియోజవర్గానికి చెందిన ఎల్ సి రమణారెడ్డి నియమితులయ్యారు ఈయన గతంలో విద్యాశాఖ లో పనిచేసి ఉద్యోగానికి రాజీనామా చేసి మొన్న జరిగిన ఉపాధ్యాయ తూర్పు రాయలసీమ ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేశారు
మొదటి నుండి తెలుగుదేశం అభిమాని కార్యకర్తగా పనిచేసే తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకుని ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులకు విద్యను బోధించిన ప్రధాన ఉపాధ్యాయుడిగా పని చేశారు విద్యార్థి దశలో అనేక పోరాటాలు చేశారు ఇవన్నీ దృష్టిలో ఉంచుకొని తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గుర్తించి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా ఎల్ సి రమణారెడ్డి గా నియమించారు ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ నన్ను గుర్తించి రాష్ట్ర కార్యదర్శిగా పదవి ఇవ్వడం చాలా ఆనందంగా ఉందని మే 13 జరిగే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధిక మెజార్టీతో గెలుస్తుందని అదేవిధంగా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి గా చేసుకోవడం ఎంతో అవసరమని ఆయన అన్నారు నెల్లూరు పార్లమెంటు అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డినీ ఉదయగిరి నియోజకవర్గం ఎమ్మెల్యేగా కాకర్ల సురేష్ ను అధిక మెజార్టీతో గెలిపించేందుకు శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు అలాగే నాపై నమ్మకం ఉంచి ఇచ్చిన పదవికి న్యాయం చేస్తానని తెలిపారు

## మంచి మనసుతో ఆశీర్వదించండి

## స్వతంత్ర అభ్యర్థి డాక్టర్ మూల వెంకటరమణారెడ్డి



**ఉదయగిరి మేజర్ న్యూస్** ఉదయగిరి నియోజకవర్గ ప్రజలు మంచి మనసుతో ఆశీర్వదించి విజయాన్ని చేకూర్చవలసిందిగా స్వతంత్ర అభ్యర్థి డాక్టర్ మూల వెంకటరమణారెడ్డి ప్రజలను అభ్యర్థిస్తున్నారు వెనుకబడిన ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గం అభివృద్ధి పథంలో పయనింపజేసేందుకు శాయశక్తుల కృషి చేస్తూ ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు తెలియజేస్తున్నారు ప్రధానంగా పల్లె వాసులకు రహదారి సౌకర్యం కల్పించడం అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టు అనుమానాన్ని పూర్తి చేయించి రైతులకు త్రాగు సాగునీరు అందించడం అధునాతనమైన అన్ని వస్తువులతో కూడిన వైద్యశాలలు ఏర్పాటు చేయడం యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం ప్రజలందరికీ న్యాయమైన సమస్యల పరిష్కారం చేయడం వంటి పనులను పూర్తిగా పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నట్లు ఆయన తెలియజేస్తున్నారు పల్లె వాసులకు కూడా పట్టణ సౌకర్యాలలో అందించడం ఆర్థిక సామాజిక విలువలు పెంపొందించడం తదితరాలుగా కలిగిన అనేక అంశాలను నియోజకవర్గ ప్రజలకు అందించనున్నట్లు ఆయన లక్ష్యంగా తెలియజేస్తున్నారు అలాగే నియోజకవర్గ ప్రజల అభివృద్ధికి ప్రజలందరూ కూడా సహకరించి తమ అమూల్యమైన ఓటును మంచం గుర్తుపై ఓటు వేసి అఖండ విజయాన్ని చేకూర్చవలసిందిగా ప్రజల అభ్యర్థిస్తున్నారు అదేవిధంగా డాక్టర్ వెంకటరమణారెడ్డిని గెలిపించి అభివృద్ధికి బాటలు వేయాలని ఆయన ప్రజలను కోరుతున్నారు

# ముస్లింల పరిరక్షణ కాంగ్రెస్ తోనే సాధ్యం- కొప్పల రాజు

### కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ బహిరంగ సభ

### ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని నాయకుల పిలుపు

**ఉదయగిరి మేజర్ న్యూస్.** నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరిలో గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీగా మోటార్ బైక్ ర్యాలీ నిర్వహించారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా కాంగ్రెస్ పార్టీ అభిమానులు కార్యకర్తలు, వామపక్ష నాయకులు కార్యకర్తలు, ప్రజలు ర్యాలీలో పాల్గొని విజయవంతం చేశారు. అనంతరం స్థానిక షాదీ మంజిల్ ఆవరణంలో ఏర్పాటు చేసిన ముస్లిం మైనారిటీ ఆత్మీయ సదస్సు, బహిరంగ సభలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రసంగించారు. ముందుగా ఏఐసీసీ కోఆర్డినేటర్ నాసిర్ అహమ్మద్ మాట్లాడుతూ 2014కు ముందు ముస్లిం మైనారిటీలపై ఎలాంటి దాడులు లేవని, నమాజ్ కు ఆంక్షలు లేవని హిజాబ్ పై ఆంక్షలు లేవని, మదరసాలపై ఆంక్షలు లేవని మతమే ప్రాతిపదికగా పరిపాలన సాగించే మత విద్వేష పార్టీ అయినటువంటి భారతీయ జనతా పార్టీ చేస్తున్న విధ్వంసం అంతా కళ్ళారా చూస్తున్నారని అలాంటి మతోన్మాద పార్టీని తిప్పి కొట్టాలని ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ భారతదేశం అందరిదని భిన్నత్వంలో ఏకత్వమే భారతదేశానికి మణిహారం లాంటిదని ఈ దేశంలో పుట్టిన ప్రతి పౌరుడికి ప్రతి రంగంలో సమాన హక్కులు ఉన్నాయని ఉంటాయని అలాంటి హక్కులు కల్పించిన రాజ్యాంగాన్ని మార్చే కుట్రలో,ఎత్తుగడలో బిజెపి పార్టీ ఉందని ఇది ముస్లిం మైనార్టీ సోదరులే కాక యావత్ భారతదేశం అంతా గుర్తించాలని ఆయన పిలుపునిచ్చారు. నెల్లూరు కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే సిఏఏ రద్దు చేస్తామని హామీ ఇచ్చారు. మన యువ నేత భారతదేశానికి కాబోయే ప్రధానమంత్రి రాహుల్ గాంధీ మణిపూర్ దగ్గర నుంచి భారత్ జూడో యాత్ర ప్రారంభిస్తే ప్రజలు ఎంతో మంది స్వచ్ఛందంగా తరలివచ్చి ఎన్నో సమస్యలు విన్నవించుకున్నారని తెలిపారు. ఆ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించాలంటే బిజెపి అధికారాన్ని గద్దె నుంచి దించాలని రాజ్యాంగబద్ధంగా ఉండే పరిపాలన సాగించాలని ప్రజాస్వామ్యం అమలు జరగాలని అందుకే రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్ర పేరుతో కాశ్మీరు నుంచి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేశారని ఆయన తెలియజేశారు. తాను ఈ



జిల్లాకు సుపరిచితుడనని ఈ జిల్లా కలెక్టర్ గా పనిచేస్తున్న క్రమంలో ఎన్నో సంస్కరణలు చేపట్టడం జరిగిందని కొన్ని లక్షల మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చమని వారందరికీ తాను ఇప్పటికీ గుర్తు ఉన్నానని అన్నారు. భారతదేశం ఏ ఒక్కరి సొత్తు కాదని కుట్రపూరితమైన చట్టాలు చేస్తూ మత ప్రాతిపదికన ప్రజలను విడదీసి విద్వేషాలు రెచ్చగొట్టి భారతదేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచి పెట్టే పన్నాగంలో బిజెపి పార్టీ ఉందని ఎప్పుడో తాతలు తండ్రుల కాలం నుంచి ఇక్కడ నివసిస్తున్న భారత ముస్లింలు ఇప్పుడు పౌరసత్వం నిరూపించుకోవలసిన అవసరం ఏముందని ఆయన ప్రశ్నించారు. అందుకే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మరుక్షణం సి ఏ ఏ చట్టాన్ని రద్దు చేస్తామని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనారిటీల బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీక అని తమ ఆత్మ గౌరవం నిలబెట్టుకునే దానికోసం మే 13వ తేదీ జరగబోయే ఎన్నికలలో ఏమీ ఆల అధికారంలోకి వస్తే ఉదయగిరి నియోజకవర్గంలో పాటు వెనుకబడిన ప్రాంతాలను కలుపుతూ ప్రత్యేక జిల్లాగా గుర్తింపు ఇవ్వాలంటూ ఉదయగిరి జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో డాక్టర్ కే వేణుగోపాల్ నాయకులకు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఉదయగిరిలోని ముస్లిం మైనార్టీ సోదరులు కాంగ్రెస్ పార్టీ నాయకులను పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సోము అనిల్ కుమార్ రెడ్డి, రైతు సంఘం నాయకులు కాకు వెంకటయ్య, సిపిఎం నాయకులు ఫరీద్దీన్, ఉదయగిరి మాజీ ఎంపీపీ సత్తెనపల్లి బాలయ్య, పాస్టర్ సుధీర్, సయ్యద్ అఫ్రోజ్ మౌలానా, షేక్ షఫాల్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని ఆదరించండి అభివృద్ధిని కోరుకోండి



**వింజమూరు మేజర్ న్యూస్** కాంగ్రెస్ పార్టీని ఆదరించి నెల్లూరు జిల్లఅభివృద్ధిని కోరుకోవాలని నెల్లూరు కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల రాజు ప్రజలకు విజ్ఞప్తి చేశారు గురువారం వింజమూరు పంచాయతీ పరిధిలోని జై భీమ్ నగర్ లో ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినట్లయితే మహిళా న్యాయం ద్వారా ప్రతి కుటుంబానికి లక్ష రూపాయలు ఆదాయం వచ్చేలా ప్రణాళిక సిద్ధం చేసిందన్నారు అదేవిధంగా యువతకు ఉద్యోగ అవకాశం కల్పిస్తుందని తెలిపారు నిరుద్యోగ నిర్మూలనకు ఉపాధి హామీ చట్టం నిరుపేద రక్షణ కోసం ఆహార భద్రత చట్టం ఆదివాసి ప్రయోజనాలకు ఆటవిక హక్కుల చట్టం భూసేకరణ పునరావాసాల్లో న్యాయమైన పరిహారం పరిష్కారాల చట్టం ఇలాంటి గొప్ప చట్టాల రూపకల్పనలో తన ఓర్పు నేర్పు శ్రమలను విచించి పనిచేసే సంక్షేమంతో కూడిన దేశాభివృద్ధికి అంకితమైనటువంటి కొప్పుల రాజు అను నన్ను మీ అమూల్యమైన ఓటును హస్తం గుర్తుపై వేసి గెలిపించాలని అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్ అనిల్ కుమార్ రెడ్డి పిఎస్ఎన్ మూర్తి డాక్టర్ ఎన్ సిద్దోజి రావు ఎమ్ రాజగోపాల్ రెడ్డి సత్తెనపల్లి బాలయ్య ఇతర నాయకులు తదితరులు ఉన్నారు

# జగ్గయ్య నాయుడు నీకు అండగా నేనుంటా పార్టీ విజయం కోసం శ్రమించు..

### వైసీపీ యువనేత మేకపాటి అభినవ్ రెడ్డి..

**జలదంకి, మేజర్ న్యూస్ :** జగ్గయ్య నాయుడు మీకు అండగా నేనుంటా పార్టీ విజయమే లక్ష్యంగా శ్రమించండి అంటూ ఉదయగిరి నియోజకవర్గ వైసీపీ యువనేత మేకపాటి అభినవ్ రెడ్డి జగ్గయ్య నాయుడు కి భరోసా ఇచ్చారు. గురువారం లింగరాజు అగ్రహారం గ్రామంలోని గుర్రం జగ్గయ్య నాయుడు నివాసానికి యువనేత అభినవరెడ్డి వెళ్లారు. ఈ సందర్భంగా మండల వైసీపీ యువనేత గుర్రం ధనుష్ చౌదరి అభినవరెడ్డికి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా యువనేత అభినవరెడ్డి మాట్లాడుతూ మే 13న జరగనున్న ఎన్నికలలో ఉదయగిరి నియోజకవర్గం శాసనసభ్యునిగా మేకపాటి రాజగోపాల్ రెడ్డి, ఎంపీ



అభ్యర్థిగా విజయసాయిరెడ్డి లను విజయమే లక్ష్యంగా మీరందరూ పార్టీ కోసం కష్టపడి పనిచేయాలని కోరారు.

# పేదల పక్షపాతి జగన్- జడ్పిటిసి మోడీ రామాంజనేయులు

**ఉదయగిరి మేజర్ న్యూస్** జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఉదయ నియోజకవర్గ వైసిపి అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ గురువారం జడ్పీటీసీ మోడీ రామాంజనేయులు ఆధ్వర్యంలో మండలంలోని అప్పసముద్రం లోవైసిపి ఇంటింటి ప్రచారం జోరందుకుంది లో ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి విజయ్ సాయి రెడ్డిని ఎమ్మెల్యే అభ్యర్థిగా మేకపాటి రాజగోపాల్ రెడ్డి కి ఫ్యాన్ గుర్తు పై రెండు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు పట్టణంలోని సినిమా హాల్ సెంటర్ శ్రీనగర్ కాలనీ మంగళకట్టలో వైసీపీ ప్రచారం జోరు అందుకుంది ఈ కార్యక్రమంలో మాజీ



ఎంపీపీ చేజర్ల సుబ్బారెడ్డి రాఘవరెడ్డి టింకర్ బాబు గడియాల్ చేద్దామని సుభాని రఫీ పెంచలయ్య ఉప్పుటూరు శీను తదితరులు పాల్గొన్నారు

# కావలి నియోజకవర్గం

## ఎన్నికలప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పొదలకూరి కళ్యాణ్.



**బోగోలు మేజర్ న్యూస్:–** కావలి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొదలకూరి కళ్యాణ్ బోగోలు మండలంలో ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీలను, తన సొంత నిధులతో ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీల ఆడ పిల్లలకు లక్ష రూపాయలు నగదు,మంగళసూత్రం కానుక ఇస్తున్నా నని అన్నారు. కావలి నియోజకవర్గం లో మొట్టమొదటిసారిగా బి. సి సామాజిక వర్గానికి అవకాశం వచ్చిందని అన్నారు.తనకు ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వాలని, కొప్పుల రాజు ని ఎంపీగా అవకాశం ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ మరలా ప్రజల్లోకి వచ్చిందని ప్రజలు సంతోషం వెళ్లబుచ్చుతున్నానన్నారు .బోగోలు మండలంలోని తాళ్లూరు, బాడుగులపాడు, నాగులవరం, చెంచులక్ష్మి పురం, తదితర గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థి పొదలకూ రి కళ్యాణ్ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.ప్రచార రథంపై ప్రజలకు అభివాదం చేస్తూ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పొదలకూరి కళ్యాణ్ , కాంగ్రెస్ మహిళా నేత గుమ్మా మానస, బోగోలు మండల కాంగ్రెస్ నాయకులు వెంకటేష్, ఇండియా వేదిక నాయకులు కరవది భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## వంటేరు ఆధ్వర్యంలో వేమిరెడ్డి, కావ్య ల సమక్షంలో చెన్నాయపాలెం పెద్ద పట్టపాలెం మత్స్యకార నాయకులు టిడిపిలో చేరిక.





**కావలి మేజర్ న్యూస్:** కావలి రూరల్ మండలం లో మాజీ శాసనసభ్యులు ఒంటేరు వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఇక చేరికలే చేరికలు విజయం తథ్యం. గురువారం అనుచర వర్గం పామంజి తిరుపతి, గంగనగారి రాము, వాయిల తిరుపతి లతో కలసి 10 మంది ముఖ్య నేతలు వంటేరు అధ్యరంలో నెల్లూరు పార్లమెంటు ఉమ్మడి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కావలి అసెంబ్లీ నియోజకవర్గం నియోజకవర్గం కావ్య కృష్ణారెడ్డి సమక్షంలో టిడిపి పార్టీ కండువా కప్పి సాదరంగావారిని పార్టీలోకి ఆహ్వానించారు. పామంజి తిరుపతి మాట్లాడుతూ, టిడిపి అభ్యర్థుల విజయానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు. ఇప్పటికే టిడిపి అభ్యర్థుల విజయం ఖరారు అయినదని తెలిపారు. తెలుగుదేశం పార్టీ విజయ డంకా మోగిస్తుందని ఎంత ఎవరికైనా పార్టీ కోసం కష్టపడి పని చేస్తామని వారు తెలుపడం తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మత్స్యకారుల జీవితాల్లో వెలుగు నింపింది టిడిపి పార్టీ.



**- రాష్ట్రంలోని రాక్షస పాలన అంతమొందించాలి**
**- సూపర్ సిక్స్ పథకాలతో ప్రతి ఇంట సంతోషాలు**
**- సంపాదనలో పడి అభివృద్ధిని మరిచిన ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి**
**- జువ్వలదిన్నె ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేస్తాం**
**- బోగోలు ప్రచారంలో పేర్కొన్న కావ్య, బీద, విపిఆర్**

**బోగోలు మేజర్ న్యూస్:** తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో మత్యకారులకు పెద్దపీట వేయడం జరిగిందని, మత్స్యకారులకు బొట్లు, వలలు, సబ్సిడీలు, రుణాలు, వేట విరామ సమయంలో భృతి, తదితర లబ్దిలను చేకూర్చడం జరిగిందని ఎన్డీఏ కూటమి కావలి అసెంబ్లీ అభ్యర్థి దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి (కావ్య కృష్ణారెడ్డి) తెలిపారు. గురువారం బోగోలు మండలం చెన్నారాయుని పాలెం పంచాయతీ, జువ్వలదిన్నె పంచాయతీల్లో ఎన్డీఏ కూటమి నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలతో కలసి ప్రచారం నిర్వహించారు. స్థానిక రామాలయంలో పూజలు నిర్వహించారు. కావ్య క్రిష్ణారెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బీద రవిచంద్ర రాకతో జనం పోటెత్తారు. వారు అడుగడుగునా జన నీరాజనం అందుకున్నారు. బోగోలు మండల తీర ప్రాంతం మరో జన సముద్రాన్ని తలపించింది. పూలతో భారీ సైకిల్ ను ముగ్గుగా వేసి మత్స్యకార మహిళలు అబ్బురపరిచారు. మత్స్యకార గ్రామాల్లో ఎటు చూసినా పండుగ వాతావరణం కనిపించింది. మహిళలు హారతులు పట్టి ఆహ్వానం పలకగా, అభిమానులు పూలవర్షంతో స్వాగతం పలికారు. జన ప్రవాహాన్ని చూసిన నాయకులు మండుటెండను సైతం లెక్క చేయక ప్రచారం నిర్వహించారు. బీద, కావ్య, వేమిరెడ్డి కాంబినేషన్ సూపర్ హిట్ అని, గతంలో ఎన్నడూ లేని ప్రజాదరణ మత్స్యకార గ్రామాల్లో స్పష్టంగా కనబడుతుందని ప్రజలు తెలిపారు. వైసీపీ కి ఓటేసి మరోసారి మోసపోమని, అందరి బాగోగులు ఆలోచించే టీడీపీ కే ఓటేస్తామన్న ప్రజలు అంటున్నారు. ఈ సందర్భంగా కావ్య క్రిష్ణారెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బీద రవి చంద్ర మాట్లాడుతూ ప్రతి గ్రామంలో 2014 నుంచి 2019 వరకు టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప గత 5 ఏళ్లలో జరిగిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. ఎక్కడ చూసినా గ్రామస్తుల అవస్థలు కనిపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాలు వైసిపి హయాంలో తీవ్ర వివక్షకు గురయ్యాయని అన్నారు. కావలి ఎమ్మెల్యేగా రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి చేసిన అభివృద్ధి పని ఒకటైనా ఉందా అని ప్రశ్నించారు. గ్రామాలు అభివృద్ధి చెందాలన్నా, యువత బాగుపడాలన్నా నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందన్నారు. టిడిపి ఎన్డీఏలో భాగస్వామి గా ఉన్న కారణంగా కేంద్రం నుంచి నిధులు తెచ్చుకునే అవకాశం ఉంటుందని, మన ప్రాంతాలను బాగు చేసుకోవచ్చన్నారు. ఎంపీగా వేమిరెడ్డి, ఎమ్మెల్యేగా కృష్ణారెడ్డి గెలిస్తే అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తామన్నారు. మహిళలు, యువత ప్రచారంలో మా వెన్నంటే ఉండడం, మాకు మద్దతుగా నిలవడం చాలా ఆనందాన్ని కలిగిస్తుందని అన్నారు. తెలుగుదేశం పార్టీ వస్తే ప్రతి ఒక్కరినీ ఆదుకుంటామని, అందరికీ న్యాయం జరుగుతుందన్నారు. యువతకుఉద్యోగాలుకల్పిస్తామన్నారు. మత్స్యకార సోదరులకు వేట విరామ సమయంలో20 వేల ఆర్థిక సహాయం అందుతుందని వివరించారు. అదేవిధంగా బోట్ల మరమ్మతలకు ప్రభుత్వం నుంచి సహాయం అందుతుందని, ఆధునిక కమ్యూనికేషన్ పరికరాలు ఇస్తామన్నారు. మత్స్యకారులు తమ దృష్టికి తెచ్చిన అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు, రోడ్లు, వంతెనలు ఏర్పాటు చేసే బాధ్యత మాది అని పేర్కొన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు పుట్టిన జువ్వలదిన్నె గ్రామాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. దోచుకోవడం, దాచుకోవడం తప్ప ఐదేళ్లుగా ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి చేసిన అభివృద్ధి ఏమీ లేదని అన్నారు. కేవలం తెలుగుదేశం పార్టీ హయాంలోనే అభివృద్ధి జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తుందని, దానిని అంతమొందించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రతి ఇంట సుఖ సంతోషాలు నిండాలని ఎన్డీఏ కూటమి మ్యానిఫెస్టోను విడుదల చేయడం జరిగిందన్నారు. కావలి ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందన్నారు. సంపాదన మోజులో పడ్డ ఎమ్మెల్యే అభివృద్ధిని మరిచారని విమర్శించారు. మత్స్యకార గ్రామాల్లోని అన్నీ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత నిరుద్యోగ యువతకు నెలకు రూ. 3000 నిరుద్యోగ భృతి అందిచడం జరుగుతుందన్నారు. స్కూల్‌కి వెళ్ళే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ. 15,000 అందిస్తారని, ప్రతి రైతుకు ఏటా రూ. 20,000 ఆర్థిక సాయం ఇస్తారని, ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు, 18 ఏళ్లు నిండిన ప్రతి స్త్రీకి నెలకు రూ. 1,500 మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వృద్ధులు, వితంతువులకు నెల ఒకటో తేదీన ఇంటి వద్దకే రూ.4 వేల పింఛను ఇస్తామన్నారు. పెంచిన పింఛన్లను ఏప్రిల్ నుంచి పరిశీలించి జూన్‌లో పెంచిన పింఛన్లను అందజేస్తామన్నారు. గత ఐదేళ్లుగా వైఎస్సార్‌సీపీ అరాచకాలు శృతి మించాయన్నారు. కావలి నియోజకవర్గ అభివృద్ధి కోసం ఒక్క అవకాశం ఇచ్చి భారీ మెజారిటీ తో ఎమ్మెల్యే గా కావ్య క్రిష్ణారెడ్డి, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లను గెలిపించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో బోగోలు మండల అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, లేళ్లపల్లి సుధీర్, బీద గిరిధర్, వేమిరెడ్డి కోటారెడ్డి, పైడి హర్ష, కొండూరు పాల్ శెట్టి, బడుగు వెంకయ్య, కోట వెంకారెడ్డి, బీజేపీ నాయకులు గుండ్లపల్లి భరత్ కుమార్ యాదవ్, గ్రామ కాపులు, మత్స్యకారులు, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు బరిలో సీనియర్ కాంగ్రెస్‌నేత చేవూరు







**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు అసెంబ్లీనియోజకవర్గవర్గ పరిధిలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రెండవ దపా కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీలో ఉన్నారు. ఇటీవల చేవూరు శ్రీధర్‌రెడ్డిని ఆత్మకూరు కాంగ్రెస్ అభ్యర్థిగా రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్‌షర్మిలారెడ్డి ప్రకటించడం, ఈమేరకు శ్రీధర్‌రెడ్డి జాతీయకాంగ్రెస్ నాయకులు, నెల్లూరు జిల్లా పూర్వపు కలెక్టర్, నెల్లూరు పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి కొప్పోలు రాజు, ఇతర పలువురు జిల్లా నాయకులతో కలిసి చేవూరు శ్రీధర్‌రెడ్డి ఈనెల25వతేదీ తన నామినేషన్‌ను ఎన్నికల రిటర్నింగ్ అధికారినికి అందజేశారు. రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ప్రధానకార్యదర్శి, ఆత్మకూరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ అయిన చేవూరు శ్రీధర్‌రెడ్డి 2019లో కూడా ఆత్మకూరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేశారు. శ్రీధర్‌రెడ్డి విద్యార్థి దశనుండి ఎన్‌ఎస్‌యుఐ, యువజనకాంగ్రెస్, కాంగ్రెస్‌లలో వివిద హొదాల్లో పనిచేసి గత మూడు దశాబ్దాలుగా కాంగ్రెస్‌లో కొనసాగుతున్నారు. దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడైన శ్రీధర్‌రెడ్డి పార్టీలో అత్యంత చురుకైన నాయకుడుగా, మంచి వాగ్ధాటి కలిగిన వక్తగా, ప్రజలను ఆకట్టుకునే సమర్ధత కలిగిన నేతగా గుర్తింపు ఉంది. ఆయన నామినేషన్ వేసిన అనంతరం ప్రచారాన్ని సాగిస్తున్నారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలోని అంశాలు, వైసిపి,బిజెపి,తెలుగుదేశం పాలనా వైఫల్యాలలను తన ప్రచారంలో ఎండగడుతూ ప్రజలను ఆకట్టుకుంటున్నారు. శ్రీధర్‌రెడ్డి గతంలో ఆత్మకూరు మేజర్ పంచాయతీ సర్పంచ్‌గా కూడా పోటీచేశారు. ఆయన మండల,నియోజకవర్గ,జిల్లా,రాష్ట్రస్థాయి వివిద హొదాల కాంగ్రెస్ పదవులు నిర్వహించారు. ఆత్మకూరు నియోజకవర్గంలో తగినంత అనుచరగణం కలిగిన శ్రీధర్‌రెడ్డి రెండవదపా ఎన్నికల బరిలో నిలిచి ప్రచారాన్ని హొరెత్తిస్తున్నారు. ఆత్మకూరులో అన్యాక్రాంతమవుతున్న కాంగ్రెస్ కార్యాలయాన్ని ఆయన పరిరక్షించి రా.ఈవ్‌గాంధీభవన్‌గా కొనసాగిస్తున్నారు. ఆత్మకూరు పట్టణ నడిబొడ్డున దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, రాజీవ్‌గాంధీల విగ్రహాలను శ్రీధర్‌రెడ్డి ఎంతో వ్యయప్రయాసలతో స్వతహాగా ఏర్పాటు చేశారు. ఆయన తాజా ఎన్నికల ప్రచారాంశాలు ఇతర పార్టీలపై గణనీయమైన ప్రభావం చూపగలవని పలువురు భావిస్తున్నారు.

# సర్వేపల్లి నియోజకవర్గం

## సైనిక్ స్కూల్ సొసైటీ ర్యాంకింగ్లో మొదటి స్థానంలో నిలిచిన అదాని వరల్డ్ స్కూల్



**ముత్తుకూరు మే 2 (మేజర్ న్యూస్)** సైనిక్ స్కూల్ సొసైటీ ప్రణాళిక అమలుపరిచే విధానంలో దేశంలో కొత్తగా ఏర్పరిచిన 19 పాఠశాలలో కృష్ణపట్నం అదాని స్కూల్ మొదటి స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా ఆదాని స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు సిరియాల సత్యనారాయణ గురువారం ఓ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో అదా నీ వరల్డ్ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ పెరుగుతున్న డిమాండ్లను దృష్టిలో పెట్టుకొని దేశవ్యాప్తంగా రాష్ట్రాలు ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్య మోడల్ లో సైనిక్ స్కూల్ సొసైటీ, రక్షణ మంత్రిత్వ శాఖ కింద 100 కొత్త సైనిక్ స్కూల్ లను స్థాపించడం జరిగింది అన్నారు. భారత ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం సైనికులకు శుభదాయకం అన్నారు. 19 కొత్త సైనిక్ స్కూలు ఏర్పాటు చేయడంలో దేశం ముందంజ ఉందని పేర్కొన్నారు. విలువ ఆధారిత విద్యతోపాటు దేశం యొక్క సంస్కృతి మరియు వారసత్వం పై గర్వాన్ని పెంపొందించుకుంటుందని సిరియాల సత్యనారాయణ తెలియజేశారు. సంస్కృతి సాంస్కృతిక అవగాహనతో పాటు మేధా ప్రవీణ, ఆత్మవిశ్వాసం అత్యంత నైపుణ్యం బహు కోణాలు దేశభక్తితోపాటు స్వావలంబన నాయకత్వ లక్షణాలతో కూడిన యువజన సమాజాన్ని సృష్టించడమే అదాని స్కూల్ యొక్క ముఖ్య ఉద్దేశమని ఆయన తెలిపారు. పిల్లలకు నాణ్యమైన విద్యను అందించి సాయుధ దళాలతో విద్యార్థుల సఖ్యతను పెంచడం సైనిక్ స్కూల్ యొక్క ముఖ్య లక్ష్యమని ఆయన తెలిపారు.

## రోడ్డు ఆక్రమణలపై కేసులు మేము వేయలేదు.

### మీడియాతో టిడిపి నాయకులు.



**ముత్తుకూరు, మే 2 (మేజర్ న్యూస్)** రోడ్డు వెంబడి ఆక్రమణలు తొలగింపు విషయంలో కేసులు తాము వేయలేదని తెలుగుదేశం పార్టీకి ఎటువంటి సంబంధం లేదని బ్రహ్మ దేవం గ్రామ టిడిపి నాయకులు అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం జరిపారు . బీసీ నాయకులు దాసరి శివప్రసాద్, సాంకేతిక విభాగం నిర్వాహకులు తిరుమల శెట్టి సతీష్ నాయుడు సంయుక్తంగా మాట్లాడారు. బ్రహ్మ దేవం ఎన్నికల ప్రచారంలో మంత్రి కాకాణిగోవర్ధన్ రెడ్డి ఆక్రమణలు విషయంలో తెలుగుదేశం పార్టీపై నిందలు వేశారని ఈ తప్పుడు ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తెలుగుదేశం నాయకులే ఆక్రమణ కేసులు వేసారని మంత్రి ఆరోపణలు చేయడం ఎంతవరకు న్యాయమన్నారు. చెంచయ్య అనే వ్యక్తి కేసులు వేశాడని ఆయన రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి అన్నారు . ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ దీనయ్య , పార్టీ కార్యకర్తలు కలికి మధుసూదన్ రెడ్డి , గూడూరు సుబ్బారావు, అంకయ్య, శివ, వెంకట రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# మీకు అభివృద్ధి కావాలంటే నన్ను గెలిపించండి..

## మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి..



**పొదలకూరు (మేజర్ న్యూస్)..** మండలంలోని పులికల్లు,మొగ్గుళ్లూరు గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి కాకాణి కళ్లు లేని కాబోదుల వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు.. ఆయన కింద పనిచేసే ఎమ్మార్వో లు,పోలీసులు కూలోల కన్న హీనంగా పని చేస్తున్నారన్నారు..దళిత సామాజిక వర్గాన్ని చెందిన ఉదయగిరి నారాయణ ను పోలీసులు లాకప్ డెత్ చేసి 40 మంది పోలీసులను పెట్టి ఆత్మహత్యయత్నం కింద కేసు నిరుగార్చే ప్రయత్నం చేసారని నేను జోక్యం చేసుకొని ఉదయగిరి నారాయణ కుటుంబానికి న్యాయం జరిగే దాకా పోరాటం చేసి ఉదయగిరి నారాయణ భార్య కు ఉద్యోగం ఇప్పించనన్నారు..తప్పులు చేస్తున్న అధికారులు ఒక్క పక్క సస్పెండ్ అవుతూ జైలు కు పోతున్న కాకాణి కింద పని చేసే అధికారులకు కొంచం కూడా బుద్ధి రావడం లేదన్నారు..పొదలకూరు మండల ప్రజలకు కాండలేరు లిఫ్ట్ ఇరిగేషన్ నేను తీసుకురకపోయి ఉంటే ఈరోజు నిమ్మ తోటలు పరిస్థితి ఏమిటన్నారు..నన్ను మూడు సార్లు ఓడించినా ప్రజలకు ఇబ్బందులు రాకూడదు అని దక్షిణ కలువ తెచ్చి వేల ఎకరాలకు నీరు అందించమన్నారు..మీకు అభివృద్ధి కావాలంటే నన్ను ఆదరిస్తే ఎంతో అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు..

# క్షయ వ్యాధి గ్రస్తులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి!

## అడిషనల్ డిఎంహెచ్ఓ ఖాదర్ వలి ఆకస్మిక తనిఖీలు.

**పొదలకూరు (మేజర్ న్యూస్)..**మండల పరిధిలో వున్న క్షయ వ్యాధిగ్రస్తులను వెంటనే గుర్తించి, వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా అదనపు ఆరోగ్య శాఖాధికారి ఖాదర్ వలి అన్నారు. గురువారం ఆయన పొదలకూరు సామాజిక ఆరోగ్య కేంద్రం తో పాటు పలు పిహెచ్సీ లను ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో వున్న 22 ఆరోగ్య సంరక్షణ కేంద్రాలలో పనిచేసే సిబ్బంది తమ పరిధిలో క్షయ లక్షణాలు వున్న వ్యక్తులను వెంటనే గమనించి వారికి ఆరంభంలోనే మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. అలాగే సిబ్బంది రోగులతో స్నేహ పూర్వకంగా మెలగాలన్నారు. సిబ్బంది హాస్పిటల్స్ కు సకాలంలో రావాలన్నారు, అలాగే రికార్డులు ఎప్పటికప్పుడు సరిగా వుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో




పొదలకూరు సిహెచ్సీ సూపరింటెండెంట్ ప్రసాద్, మహ్మదాపురం వైద్యాధికారి డాక్టర్ నరసింహారావు, డాక్టర్ స్రవంతి, డాక్టర్ పద్మావతి, ఆరోగ్య పర్యవేక్షకులు శ్రీనివాసులు, శబరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో వైఎస్సార్సీపీ ప్రభుత్వం మళ్లీ రాబోతుంది





## పెన్షన్ కష్టాలు ఇక తీరిపోతాయి

### వైఎస్సార్సీపీ యువనేత నేహారెడ్డి

**నెల్లూరు, (మేజర్ న్యూస్)** త్వరలో వైఎస్సార్సీపీ ప్రభుత్వం మళ్లీ రాబోతుంది. వాలంటీర్ల మీ ఇంటివద్దకే వచ్చి పెన్షన్ అందిస్తారు. ఎవరూ అధైర్యపడవద్దని వైఎస్సార్సీపీ యువనేత, పార్టీ నెల్లూరు లోక్ సభ అభ్యర్థి విజయసాయిరెడ్డి కుమార్తె నేహారెడ్డి పేర్కొన్నారు. నగరంలోని 9 వ డివిజన్లో పార్టీ డివిజన్ ఇన్చార్జ్ వంగాల శ్రీనివాసులు రెడ్డి, స్థానిక ముఖ్య నేతలతో కలిసి గురువారం సాయంత్రం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నెల్లూరు అభివృద్ధికి ప్రత్యేకంగా రూపొందించిన మేనిఫెస్టో ప్రతులు అందిస్తూ అందులోని అంశాలను ప్రజలకు వివరించారు.నెల్లూరు అభివృద్ధికి తన తండ్రి విజయసాయిరెడ్డి చిత్తశుద్ధితో కృషి చేస్తారని, మే 13 న జరగనున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఖలీల్ అహ్మద్ ను ఎంపీగా తన తండ్రి విజయసాయిరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో ప్రజలు అడుగడుగునా ఘన స్వాగతం పలుకుతూ హారతులిచ్చారు. కార్యక్రమంలో స్థానిక మహిళా నేత శ్రీమతి ఈదల దనూజ రెడ్డి, పార్టీ నేతలు సాదా సురేష్, బల్లారి అనిల్, నాగవరపు ఉమా, రామిరెడ్డి, అద్దంకి జగన్, మద్రి శ్రీధర్, తాళ్ళ శ్రీనివాసులు రెడ్డి, మిరియం వెంకటేష్, చిందే పెద్ద మాల్యాద్రి, బ్రహ్మయ్య, కొండారు బాలాజీ, పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు మొయిల్ల గౌరి, పార్టీ మహిళా నేతలు కర్తం జ్యోతి, మాధవి వర్మ, బెందాళం పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో ముద్దాయిల అరెస్టు

## నవాబుపేట సీఐ బాబి వెల్లడి

**నెల్లూరు క్రైం ( మేజర్ న్యూస్)**నగరంలోని జాకీర్ హుస్సేన్ నగర్ లో జరిగిన హత్య కేసులో ముద్దాయిలను అరెస్ట్ చేసినట్లు నవాబుపేట సీఐ ఎం బాబి తెలిపారు. గురువారం పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో హత్యకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. కుసుమ హరిజనవాడకు చెందిన బాలాజీ తన బైక్ పై స్పీడ్ గా వెళుతుండడంతో అక్కడే ఉన్న సాజిత్ ,సుల్తాన్ అనే యువకులు బాలాజీ బైక్ను ఆపి స్పీడుగా ఎందుకు వెళ్తున్నావు అంటూ అతనిపై దాడి చేశారు. దెబ్బలు తిన్న బాలాజీ ఇద్దరి యువకులని ఎలాగైనా హత్య చేయాలని నిర్ణయించుకొని సుమహరిజన వాడకు మరికొందరిని తీసుకుని వచ్చి సాజిత్ సుల్తానులపై కర్రలతో దాడి చేస్తుండగా అడ్డొచ్చిన జాకీర్ హుస్సేన్ నగర్ కి చెందిన రవితేజ తలపై దాడి చేయగా అతను అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటనా స్థలం నుంచి ముద్దాయిలు పరారయ్యారు. ఈ సంఘటనపై నవాబుపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా గురువారం పుల్లమ్మ సత్రం వద్ద పుట్టా బాలాజీ, చంద్రశేఖర్, తుమ్మ శ్యాం, అరవ



బాబు, మరో ఇద్దరు మైనర్ లను అరెస్టు చేసి కోర్టులో హాజరు చేసినట్లు సిఐ బాబి తెలిపారు. సమావేశంలో ఎస్సై లు, సిబ్బంది పాల్గొన్నారు.

## నంబర్ వన్ మోడల్ నియోజకవర్గంగా నెల్లూరు రూరల్

**- 1500 కోట్ల రూపాయలతో అభివృద్ధే నా లక్ష్యం**

**.. మోసపూరితమైన హామీలు ఇచ్చే వారిని నమ్మవద్దు**

**- వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల**





**నెల్లూరు రూరల్ (మేజర్ న్యూస్)** నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి జిల్లాలో నెంబర్ వన్ డెవలప్మెంట్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యమని నెల్లూరు రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. ..రానున్న ఐదేళ్లలో 1500 కోట్ల రూపాయలు నిధులు తీసుకొచ్చి నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసి చిరస్థాయిగా రూరల్ ప్రజలు గుండెల్లో నిలిచిపోవడమే నా జీవిత ఆశయమని ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 31 డివిజన్లో గురువారం సాయంత్రం ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం ఓట్ల కోసం ఎన్నికలకు ముందు సాధ్యం కానీ హామీలతో మాయ మాటలు చెప్పేందుకు ఇళ్ల వద్దకు వచ్చే కూటమి కేటగాళ్ళను ప్రజలు నమ్మొద్దని ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సూచించారు. తన 25 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఏనాడు కూడా అవినీతికి పాల్పడలేదని, ఆ అవసరం కూడా తనకు లేదని కేవలం ప్రజాసేవ చేసేందుకు మాత్రమే రాజకీయాల్లోకి రావడం జరిగిందని ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. రానున్న ఎన్నికల్లో నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న తనను నెల్లూరు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డిని ఈనెల 13వ తేదీ జరగనున్న సాధారణ ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి స్థానిక ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పోట్లూరు స్రవంతి జయవర్ధన్, పార్టీ సీనియర్ నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి, రాష్ట్ర వైసీపీ సంయుక్త కార్యదర్శి వైవి రామిరెడ్డి, పిటి జగన్నాథం, రాష్ట్ర సేవ దళ్ అధ్యక్షులు మాలెం సుధీర్ కుమార్ రెడ్డి, చెన్నారెడ్డి హరిచంద్రరెడ్డి, విజయ రామిరెడ్డి, జనార్దన్ రెడ్డి, నాయబ్ రసూల్, ఖాదర్ మస్తాన్, వెంకటేశ్వర్ రెడ్డి, రాజారెడ్డి, పాల్గొన్నారు.

# మా కుటుంబం మొత్తం ప్రజల కష్టనష్టాల్లో అండగా ఉన్నాం





**... వందలాది మందితో రోడ్ షో**

**- మీ ఆశీర్వాదం ఎల్లప్పుడూ నాపై ఇలానే ఉండాలి**

**... కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి**

**దేవరపాలెంలో కోటంరెడ్డికి అపూర్వ స్పందన**

**నెల్లూరు రూరల్ (మేజర్ న్యూస్)**నెల్లూరు రూరల్ లో ఎన్నికల ప్రచారం మరింత జోరందుకుంది. టిడిపి నెల్లూరు ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి దేవరపాలెం, కొండ్ల పూడి గ్రామాల్లో గురువారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించడంతో గ్రామం మొత్తం పసుపుమయమైంది. గ్రామం మొత్తం తరలివచ్చి కోటంరెడ్డికి అపూర్వ స్వాగతం పలికారు. సార్వత్రిక ఎన్నికల్లో అండగా ఉంటామంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ మన బిడ్డల భవిష్యత్తు బాగుండాలంటే ప్రపంచ నగరాలతో పోటీపడేవిధంగా అద్భుత రాజదాని కావాలంటే మళ్ళీ నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావలసిన అవసరం ఉందన్నారు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే పరిశ్రమలు వస్తాయని, ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగులు భర్తీ చేస్తారని, ఉద్యోగం వచ్చేంతవరకు 3 వేల రూపాయల నిరుద్యోగ భృతి ఇస్తారన్నారు. మీ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి గా నిరంతరం ప్రజల మధ్యనే ఉన్నా. 24 %ఇ% 7 ప్రజలమధ్యనే ఇకముందు కూడా నెల్లూరు రూరల్ లోనే ఉంటానన్నారు. ఒకచేత్తో పది రూపాయలు ఇచ్చి మరో చేత్తో వంద రూపాయలు లాక్కునే ఈ దుర్మార్గపు వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలన్నారు. మే 13న జరగబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరఫున నెల్లూరు పార్లమెంటు సభ్యులుగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని అలాగే నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న తనను సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, వేమిరెడ్డి సురేంద్ర తదితరులు పాల్గొన్నారు

# నారాయణ, వేమిరెడ్డిలను అఖండ మెజార్టీతో గెలిపించాలి



**ఇంటింటి ఎన్నికల ప్రచారంలో పొంగూరు రమాదేవి**

**నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్)**పెద్దయ్య బాగున్నారా, పెద్దమ్మ బాగున్నావా,అంటూ ప్రతి ఒక్కరిని పలకరిస్తూ నెల్లూరు సిటీ నియోజకవర్గంలోని 50వ డివిజన్లోని రంగనాయకులపేట, ఆనం రమణారెడ్డి వీధి ,13వ డివిజన్ యాప దొరువు, పలు ప్రాంతాల్లో నేడు మాజీ మంత్రివర్యులు, నెల్లూరు నగర తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొంగూరు నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి, నారాయణ సోదరి వల్లి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు, ప్రతి గడపకు వెళ్లి బాబు షూరిటీ ,భవిష్యత్తు గ్యారంటీ ,సూపర్ సిక్స్ పథకాలను తెలియజేశారు. నెల్లూరును అభివృద్ధి పరచాలని ప్రజాసేవ చేసేందుకు వి,పి,ఆర్, నారాయణ సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని, మే 13న జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి, మంచి మెజార్టీతో వారిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళలు, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.


## Format C-1

( for candidate to publish in Newspapers, TV )

**Declaration about criminal cases**

(As per the judgement dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name of the candidate : Koppala Raghu, Umma Reddy Gunta, Nellore, SPSR Nellore District.

Name of political party : Independent

Name of Election : 2024 - General Election

Name of Constituency : 22 - Nellore Parliament Constituency

I, Koppala Raghu a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

Pending Criminal Cases

| Sl. No. | Name of Court | Case No and dated | Status of Case(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | Charges Not Framed | 213/2023 | Not Charges Forwarded Messeges in Whatsapp | A-3 503 IPC, 69 ITA-2000-2008 R/w 34 IPC |

**Sd/- Koppala Raghu**
2024 - General Election
Nellore Parliament Constituency